క్లుప్తంగా

ఏడిదలో పాపారాయుడి ప్రచారం


ఏడిద ఎన్నికల ప్రచారంలో కర్రి పాపారాయుడు తదితరులు

మండపేట: వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు, అమలాపురం లోక్‌సభ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు సోమవారం మండలంలోని ఏడిద గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారంలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, నాయకులు చాపల లలిత, సతీష్, పైడిమల్లు రాజు, పల్లేటి నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, పలివెల పనసయ్య, ఖండవిల్లి రాజు, వీధి చంటిబాబు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు సక్రమంగా ఉండాలి

కాజులూరు: పోలింగ్ కేంద్రాల్లో వసతులు సక్రమంగా ఉండేలా స్థానిక అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం.తులసీరామ్ అన్నారు. సోమవారం మండలంలోని గొల్లపాలెం, ఆర్యావటం, కాజులూరు, చేదువాడ తదితర గ్రామాల్లో ఎస్సై తులసీరామ్ పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి గతంలో ఓటింగ్ జరిగిన తీరుతెన్నులను, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం తెలుసుకుంటున్నామన్నారు. తద్వారా వివాదాస్పద కేంద్రాలను గుర్తించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

దళితులంతా వైఎస్సార్ సీపీ వెంటే..


దుగ్గుదుర్రు నుంచి ఆత్మీయ సమావేశానికి బైక్ ర్యాలీగా తరలి వెళుతున్న కార్యకర్తలు

కాజులూరు: రాష్ట్రంలోని దళితులంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని పార్టీ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి పోతు శ్రీనివాసు అన్నారు. రామచంద్రపురం మండలం పేపకాయల బాబ్జి కల్యాణ మండపంలో సోమవారం నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మీయ సమావేశం జరిగింది. కాజులూరు మండల గ్రామాలకు చెందిన పలువురు ఎస్సీ సెల్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా దుగ్గుదుర్రులో సభకు తరలివెళ్లిన బైక్ ర్యాలీని పార్టీ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి పోతు శ్రీనివాసు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు, దళితులకు అనేక పథకాలు అందుబాటులోకి వచ్చాయని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటువేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాత నూకరావు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలో సొమ్ము పోయిందంటూ ఫిర్యాదు

రావులపాలెం: తన బ్యాంకు ఖాతాలో తనకు తెలియకుండా యాభై వేలు విత్ డ్రా అయినట్టు రావులపాలానికి చెందిన ఒక వ్యక్తి పోలీసులకు, బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం ఈ వివరాలను ఫిర్యాదుదారుడు మీడియాకు వివరించాడు. ఇటీవల రావులపాలెంలో పలువురి అకౌంట్ల నుంచి నగదు విత్ డ్రా అయిన సంఘటన మరువక ముందే మరో సైబర్ క్రైమ్ చోటుచేసుకుంది. రావులపాలెంకు చెందిన కొవ్వూరి సతీష్ రెడ్డికి స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఖాతా ఉంది. 2013లో ఈ ఖాతా ఓపెన్ చేసినట్టు తెలిపాడు. గత నెల 27న తన ఖాతా నుంచి రూ.50 వేలు వేరొక అకౌంట్‌కి నెఫ్ట్ విధానంలో ట్రాన్స్‌ఫర్ అయినట్టు మెసేజ్ రావడంతో చూసి బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంతో రావులపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు చేయించి సదరు అకౌంట్‌కు చెందిన వివరాలతో నగదు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ రావులపాలెం సీఐ ఎం.ఆంజనేయులు బ్యాంక్ అధికారులకు లేఖ రాసినట్లు బాధితుడు తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.20,232 విరాళం

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన జ్యోతిష్యుడు నూకల సూర్యనారాయణమూర్తి భార్య గంటి స్వర్ణలత పేరున సోమవారం రూ.20,232 విరాళం అందజేశారు. ఈ సొమ్మును ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణరాజుకు అందజేశారు. దాతను వేద మంత్రాలతో సత్కరించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. దాతను ఆలయ సిబ్బంది, అర్చక సిబ్బంది అభినందించారు.

సీనియర్ ఓటు సర్కార్ ఏర్పాటుకు మెట్టు

- మండపేటలో 60 ఏళ్లు పైబడిన ఓటర్లు 33,815
- రామచంద్రపురంలో 36,767 మంది
- పార్లమెంటు పరిధిలో 2,58,190 మంది

కపిలేశ్వరపురం: ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఐదేళ్ల పాటు ప్రజల బాగోగులు చూసుకునే ప్రభుత్వాన్ని, నాయకుడిని ఎన్నుకునే మార్గదర్శి. ఐదేళ్లకు ఒకసారి మాత్రమే వేసేదే అయినా... అలా వేసిన ఓటు ఐదేళ్లపాటు వారి జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఓటు ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. అనేక సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసిన సీనియర్ సిటిజన్స్ నేటి ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలతో పాటు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో 60 ఏళ్లు పైబడిన వయస్సుగల వారి ఓటు కీలకం కానుంది. ప్రభుత్వ చేయూత, ఆసరా వారికి అత్యవసరం. ప్రభుత్వం ఏం చేసింది. రాజకీయ పార్టీలు వారి పార్టీ అధికారంలోకి వస్తే తమకు ఏం చేస్తామని చెబుతున్నారు వంటి అంశాలపై అనుభవ పూర్వకమైన అవగాహన కలిగి ఉండడం వారి ప్రత్యేకత. వారి ప్రాధాన్యత, తీరులపై ఈ కథనం...

100 ఏళ్ల వయస్సు పైబడిన ఓటర్లు రామచంద్రపురం నియోజకవర్గంలో ఒక పురుషుడు, ఒక స్త్రీ మొత్తం ఇద్దరు ఉన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ఒక పురుషుడు, రాజోలు నియోజకవర్గంలో ఇద్దరు పురుషులు, గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లో ఒక్కో మహిళ చొప్పున ఉన్నారు. మొత్తం పార్లమెంటు నియోజకవర్గంలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు మొత్తం ఏడుగురు ఓటర్లు ఉన్నారు.


2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీల్ చైర్లో టేకి పోలింగ్ కేంద్రానికి వస్తున్న వృద్ధురాలు (ఫైల్)

ఎన్నికల షెడ్యూల్ ఇలా...

ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. 25 వరకూ నామినేషన్లు స్వీకరించారు 26న స్క్రూటినీ ప్రక్రియ, 29 లోగా అభ్యర్థులకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చారు. కాగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో 13 మంది చొప్పున 26 మంది బరిలో నిలిచారు. మే 13న పోలింగ్, జూన్ 4న లెక్కింపు, 6వ తేదీతో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగియనుంది.

మీ ఓటును ఇలా చూసుకోండి...

ఓటు వేసే హక్కు అందించాలన్న తపనతో ఎన్నికల కమిషన్ పలు దఫాలుగా ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించింది. సార్వత్రిక ఎన్నికల కోసం ఓటు నమోదు చేసుకునేవారికి చివరగా ఈ నెల 15 వరకూ అవకాశం కల్పించింది. పరిశీలన అనంతరం నిర్ధారించిన ఓటరు జాబితాను తహసీల్దార్ కార్యాలయంలో సిద్ధంగా ఉంది. జాబితాలో పేరునున్నదీ లేనిదీ చూసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో జాబితాను పరిశీలించుకునే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. స్మార్ట్ ఫోన్స్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా ఓటరు వివరాలను తెలుసుకోవచ్చు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యాప్‌లో సెర్చ్ యువర్ నేమ్ ఇన్ ఎలక్టోరల్ అని కనిపించిన చోట క్లిక్ చేయాలి. సెర్చ్‌బై కింద వచ్చిన ఆప్షన్లలో ఎపిక్ నంబర్ ద్వారా ఓటు వివరాలను తెలుసుకోవచ్చు. కంప్యూటర్ ద్వారా తెలుసుకోవాలనుకునేవారు హెచ్‌టీటీపీ://ఎలక్టోరల్‌సెర్చ్.ఈసీఐ.జీఓవీ.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. 1950 టోల్ ఫ్రీ నంబర్‌ను సైతం ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తెచ్చింది.

రెండు నియోజకవర్గాల్లో సీనియర్ సిటిజన్ ఓటర్లు ఇలా...

నియోజకవర్గం	90-99సం.	80-89సం.	70-79సం.	60-69 సం.
మండపేట పురుషులు	77	901	4,273	10,412
మండపేట స్త్రీలు	161	1,408	5,271	11,312
మండపేట అసెంబ్లీ మొత్తం	238	2,309	9,544	21,724
రామచంద్రపురం పురుషులు	122	1,278	5,299	10,687
రామచంద్రపురం స్త్రీలు	183	1,749	5,956	11,493
రామచంద్రపురం అసెంబ్లీ మొత్తం	305	3,027	11,255	22,180
అమలాపురం పార్లమెంట్ పురుషులు	701	7,717	33,990	78,286
అమలాపురం పార్లమెంట్ స్త్రీలు	1,376	11,440	40,152	84,528
అమలాపురం పార్లమెంట్ మొత్తం	2,077	19,157	74,142	1,62,814

ఓటు వేసి తీరతాను



ఓటు హక్కు వచ్చిన నాటి నుంచి ప్రతి ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు వేస్తూ వస్తున్నాను. అంగర పంచాయతీ వార్డు సభ్యునిగా పలుమార్లు ఎన్నికై గ్రామాభివృద్ధికి కృషి చేశాను. ఓటు వేయడమూ, ఓటు వేయించుకోవడమూ నా జీవితంలో ఓ మధురానుభూతి. ప్రతి ఒక్కరూ ఓటు వేయండని కోరుతున్నాను.

–పెద్దింశెట్టి నాగేశ్వరరావు, అంగర, కపిలేశ్వరపురం మండలం

నేడు హోం ఓటింగ్

రామచంద్రపురం: నియోజకవర్గంలో నేటి నుంచి ఇంటి వద్దనే ఓటు హక్కును (హోం ఓటింగ్‌ను) వినియోగించుకొనే ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్.సుధాసాగర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో 85 ఏళ్లు పై బడిన వృద్ధులు, 40% వైకల్యం ఉన్నవారు మొత్తం 62 మంది ఫారం 12ఈ ద్వారా దరఖాస్తు చేశారన్నారు. వీరు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఓటు వేయించుటకు 7 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు ఓటరు ఇంటి వద్దకే వెళ్లి ఓటింగ్ ప్రక్రియ జరిపించబడుతుందన్నారు. ఈ హోం ఓటింగ్ ప్రక్రియ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలకు వరకు జరపబడుతుందని గుర్తించబడిన 62 మంది ఓటర్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోసుకోవాలని ఆర్వో సుధాసాగర్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గొల్లాలమ్మ జాతర


అముజూరులో కొలువైన గొల్లాలమ్మ

కె.గంగవరం: మండలంలోని అముజూరు గ్రామ దేవత గొల్లాలమ్మ జాతర మహోత్సవాలను సోమవారం ఆలయ కమిటీ, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామంలో బుట్టబొమ్మలు, కేరళ బాజాలు, కోయడ్యాన్సులు, గరగ నృత్యాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా ఆలయంలోని అమ్మవారితో పాటు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

జగన్ పాలనలోనే లంక గ్రామాల అభివృద్ధి

- వైఎస్సార్ సీపీ అభ్యర్థులు రాపాక, తోట
- ఐదు లంక గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

కపిలేశ్వరపురం: వైఎస్సార్ సీపీతోనే లంక గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని కేదారిలంక, అద్దంకివారిలంక, పల్లపులంక, నారాయణలంక, వీధివారిలంక గ్రామాల్లో సోమవారం వారిరువురూ ఎన్నికల ప్రచారం చేశారు. వారికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సాకా శ్రీనివాస్, వీధి వెంకటరెడ్డి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖల అధ్యక్షులు పోలిశెట్టి గణేష్, కొండేటి వెంకటేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాలు మీదుగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి రాపాక మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలోని పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ లబ్ధిని లంచాలు లేని పద్ధతిలో అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిది అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు మాట్లాడుతూ లంక గ్రామాలను వరదలు ముంచెత్తినపుడు ప్రభుత్వం విశేషంగా ఆదుకున్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా ప్రభాకరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, ఉప సర్పంచ్ యర్రంశెట్టి సత్యనారాయణ, నాయకులు సఖిలే సత్యనారాయణ, గొల్లకోటి రామకృష్ణ, కాశి శ్రీను, నాని, సిద్ధాంతుల దొరబాబు, కుడిపూడి నాగేశ్వరరావు, కొండమూరి నాని, చిటికిన గంగభవాని, నామాడి శ్రీను, మట్టపర్తి లక్ష్మణరావు పాల్గొన్నారు.


వీధివారిలంకలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు తోట, రాపాక

‘తోట’కు భారీ విజయం అందించాలి

పలు గ్రామాల్లో దళిత నేతల ప్రచారం

రాయవరం: మండపేట నియోజకవర్గంలోని దళితులంతా వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, భారీ విజయాన్ని అందించాలని దళిత నేతలు పిలుపునిచ్చారు. మండలంలోని రాయవరం, వెదురుపాక, వి.సావరం, నదురుబాద, పసలపూడి గ్రామాల్లో సోమవారం ఆ పార్టీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో దళిత నేతలు ‘తోట’కు మద్దతుగా గ్రామాల్లో పర్యటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో దళితులకు ప్రత్యేక స్థానం లభించిందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళితుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేశారన్నారు. వారంతా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే నాయకుడు, అభివృద్ధి కాముకుడు తోట త్రిమూర్తులుకు దళితులంతా అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీడీపీ పాలన, వైఎస్సార్ సీపీ పాలనలో దళితులకు జరిగిన సంక్షేమాన్ని, మంచిని బేరీజు వేసుకుని, దళితులంతా వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో రాయవరం సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, వెంటూరు ఉప సర్పంచ్ సున్న ప్రదీప్‌కుమార్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, దళిత నేతలు చుక్కా శేషు, సాదే రామ్మూర్తి, నీతిపూడి మధుబాబు, తవిటికి రత్నకుమార్, దార్ల సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలంటూ దళితవాడల్లో ప్రచారం చేస్తున్న దళిత నేతలు

విశ్వసనీయతకు మారుపేరు ఎంపీ బోస్ కుటుంబం

వైఎస్సార్ సీపీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు

రామచంద్రపురం రూరల్: రాజకీయాల్లో విలువలకు పెద్దపీట వేస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ కుటుంబం నిలుస్తుందని అమలాపురం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వెంకటాయపాలెం పేపకాయల బాబ్జీ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఎంపీపీ అంబటి భవాని అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో రాపాక వరప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ బోస్ గతంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తనను బోస్‌తో మాట్లాడమని పంపించారన్నారు. ఆ సందర్భంగా ఆయనను కలిసినప్పుడు నేను నిర్ణయం తీసుకున్నానని చెప్పి అలా నడుచుకుంటూ వెళ్లిపోయారన్నారు. అటువంటి విశ్వసనీయత, నీతి నిజాయితీలకు మారుపేరైన బోస్ తనయుడు సూర్యప్రకాశ్ రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ తరఫున నిలబడితే దళితులంతా ఆయనకు అండగా నిలిచి గెలిపించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా సూర్యప్రకాశ్‌ను గెలిపించాలని రాపాక విజ్ఞప్తి చేశారు.


సమావేశంలో సూర్యప్రకాశ్‌ను గెలిపించాలని కోరుతున్న ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు

ఎమ్మెల్సీ తోట విజయాన్ని కాంక్షిస్తూ..

మండపేట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తోట త్రిమూర్తులు, రాపాక వరప్రసాదరావుల విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఆ పార్టీ శ్రేణులు మండపేట పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ యువ నేత, ఎమ్మెల్సీ తనయుడు తోట పృథ్వీరాజ్, జిల్లా నాయకుడు చోడే శ్రీకృష్ణలు మండపేట పట్టణంలోని 10,11 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ లబ్ధిని అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రచారంలో కొప్పిరెడ్డి పద్మావతి, ఏఎంసీ డైరెక్టర్ కనికెళ్ల పల్లవి, నాయకులు పెంకే గంగాధర్, అధికారి శ్రీనివాస్, సాధనాల శివభగవాన్, కొప్పిరెడ్డి పద్మావతి, సన్నాల ధనరాజు, పాలమాటి సత్తిబాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో...

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి రామకృష్ణ, బీసీ సెల్ నాయకులు మేడిశెట్టి సూర్యభాస్కర్, తుపాకుల ప్రసన్నకుమార్, బూరా చిన్న, దాసరి లాజర్ తదితరులు మండలంలోని కేశవరం, ద్వారపూడి, ఇప్పనపాడు, పాలతోడు, వెలగతోడు, మెర్నిపాడు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఉపాధి కూలీలను పని ప్రదేశంలో కలుసుకుని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి సంక్షేమ పాలనను గెలిపించాలని కోరారు.


మండపేట ఎన్నికల ప్రచారంలో తోట పృథ్వీరాజ్ తదితరులు


కేశవరం ఎన్నికల ప్రచారంలో నాయకులు

పేదల ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలి

పిల్లి సూర్యప్రకాశ్

రామచంద్రపురం రూరల్: రాష్ట్రంలో పేదలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి నియోజకవర్గ దళితులంతా తోడుగా నిలిచి మళ్లీ గెలిపించుకోవాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. దళితులకు రాజకీయ సాధికారత కల్పించడంలోనూ, సరైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడంలోనూ దేశంలోనే మన రాష్ట్రాన్ని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిపారన్నారు. రానున్న మే 13న ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రాపాక వరప్రసాదరావును గెలిపించాలని రెండు చేతులూ జోడించి నమస్కరిస్తూ కోరారు. రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని భర్త నెహ్రూ, కాజులూరు మండల ఎంపీపీ మాతా భారతి భర్త మురళి, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, మాజీ జెడ్పీటీసీ ఇంత సంతోషం తదితరులు మాట్లాడుతూ రాజకీయంగా మచ్చలేని, ఎటువంటి కేసులూ లేని సూర్యప్రకాశ్ వైఎస్సార్ సీపీ వైపు ఉంటే తెలుగుదేశం తరఫున 13 కేసులున్న, అంబేడ్కర్ కోనసీమ జిల్లా పేరును వ్యతిరేకిస్తూ అల్లర్లకు, మంత్రి విశ్వరూప్ ఇంటి దహనం, ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఇంటి దహనాలకు కారణమైన వాసంశెట్టి సుభాష్ మరోవైపు ఉన్నారని సుభాష్‌కు బుద్ధి చెప్పి సాగనంపే బాధ్యత నియోజకవర్గంలోని ప్రతి దళితుడిపైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, ఎంపీటీసీలు ఇంత కనకదుర్గ, పరమటి జ్ఞానలక్ష్మి, యెన్నం దేవి, సర్పంచ్‌లు అంబటి తుకారం, కోరపు కామరాజు, మూడు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్

స్టాక్ పాయింట్లలో పకడ్బందీ చర్యలు చేపట్టాలి


మండల స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మధుసూదనరావు

రామచంద్రపురం: విద్యాకానుకను భద్రపర్చే మండల స్టాక్ పాయింట్లలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదనరావు సూచించారు. రామచంద్రపురం పట్టణంలోని రత్నంపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యాకానుక మండల స్టాక్ పాయింట్‌ను ఆయన సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యంతో కలసి తనిఖీ చేశారు. మధుసూదనరావు మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల్లో విద్యా కానుక ద్వారా వచ్చే సామగ్రిని భద్రపర్చేందుకు మండల స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మండల స్టాక్ పాయింట్‌కు వచ్చే సామగ్రిని భద్రపర్చేందుకు అనుగుణంగా స్టాక్ పాయింట్లలో భద్రతా చర్యలను పరిశీలిస్తున్నామన్నారు. మండల స్టాక్ పాయింట్‌కు వచ్చే నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, షూస్, తదితర మెటీరియల్‌ను పాఠశాలలకు సక్రమంగా పంపిణీ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. సీఆర్‌ఎంటీలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లతో కలిపి కాంపొనెంట్ల వారీగా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే జిల్లాలో వివిధ మండల స్టాక్ పాయింట్లకు మెటీరియల్ చేరుకుందన్నారు. మండల స్టాక్ పాయింట్‌లో నిర్వహించాల్సిన రికార్డులు నిర్వహిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని ఆయన పరిశీలించారు. వర్షాలు, ఎలుకలు, పురుగుల వలన మెటీరియల్‌కు ఏ విధమైన నష్టం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు, పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండలంలో విద్యాకానుకకు సంబంధించిన కానుక కిట్లను భద్రపరచడానికి అవసరమైన స్టాక్ పాయింట్లను సోమవారం జిల్లా అదనపు సంచాలకుడు ఎ.మధుసూదనరావు పరిశీలించారు. కె.గంగవరంలో రెండు పాయింట్లను పరిశీలించి రికార్డులు పరిశీలించి మండల విద్యా శాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరానికి గాను విద్యాకానుక కిట్లు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. దానికి సంబంధించిన స్టాక్ పాయింట్లను జిల్లా వ్యాప్తంగా పరిశీలించి ఏర్పాటు చేశామన్నారు. సీఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం, ఐయు కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, ఎంఈఓ 2 చోడిశెట్టి ఆంజనేయులు, సీఆర్‌పీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

‘తోట’కు మద్దతుగా కుమార్తె, కోడలు ప్రచారం


తోట త్రిమూర్తులుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న కోడలు ప్రత్యూష


ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తండ్రిని గెలిపించాలని కోరుతున్న కుమార్తె శ్రీలక్ష్మి

రాయవరం: వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు మద్దతుగా ఆయన కుమార్తె, కోడలు సోమవారం మండలంలోని చెల్లూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. త్రిమూర్తులు కోడలు తోట ప్రత్యూష, కుమార్తె కొట్టు శ్రీలక్ష్మి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేశారు. తన మామగారు త్రిమూర్తులను బలపరిచి ‘ఫ్యాన్’ గుర్తుపై ఓటు వేయాలంటూ ప్రత్యూష, తన తండ్రి త్రిమూర్తులుకు భారీ విజయాన్ని అందించాలంటూ కుమార్తె శ్రీలక్ష్మిలు వేర్వేరుగా గ్రామంలో ప్రచారం చేపట్టారు. వారి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. వారి వెంట ప్రచారంలో సర్పంచ్ పాలిక రాఘవ, ఎంపీటీసీలు వైట్ల వీరవేణి, పలివెల వెంకట ఆదిలక్ష్మి, సొసైటీ చైర్మన్ చిక్కాల శ్రీరాములు, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చోడె వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, పార్టీ నేతలు పలివెల రామకృష్ణ, పాలిక గోవిందు, కోటి అంబేద్కర్, పిల్లి సుబ్రహ్మణ్యం, పిల్లి పరశురామ్, పార్టీ పరిశీలకులు ఆకేటి శివాజీ, రెడ్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.